తెలంగాణ రైతాంగ పోరాట భూమిక

# చాకలి ఐలమ్మ



ఎలికట్టె శంకర్‌రావు

*తెలంగాణ రైతాంగ పోరాట భూమిక*

# చాకలి ఐలమ్మ

ఎలికట్టె శంకర్‌రావు

సలహాదారు

డాక్టర్ నోముల సత్యనారాయణ

నోముల సాహిత్య సమితి

# తెలంగాణ రైతాంగ పోరాట భూమిక

# చాకలి ఐలమ్మ

ఎలికట్టె శంకర్‌రావు

ముద్రణ
జనవరి, 2015

ప్రచురణల సంఖ్య :9
హక్కులు : రచయితవి

అట్ట మీది బొమ్మ : పి. దశరథకుమార్

ముద్రణ : చరిత ఇంప్రెషన్స్
ఆజామాబాద్, హైదరాబాద్

ప్రతులకు:
ప్రముఖ పుస్తక దుకాణాలు

ఎన్.ఎస్.అరుణ
నోముల సాహిత్య సమితి
సాయిటవర్స్, నాగార్జునకాలనీ
నల్లగొండ, తెలంగాణ రాష్ట్రం
7799114349

ధర : 50 రూపాయలు

పోరాట అడుగులు


## 1. నాటి పరిస్థితులు

నిజాం రాజ్యం .............................. 11

భూస్వాములు .............................. 15

కౌలు రైతులు .............................. 18

విసునూరు దొర ........................... 21

## 2. ఉద్యమాలు

నిజాం రాష్ట్ర ఆంధ్ర మహాసభలు............. 25

భువనగిరి ఆంధ్రమహాసభ ................. 28

గ్రామ సంఘాల ఏర్పాటు .................. 31

పాలకుర్తిల ఐలమ్మ కుటుంబం ..............33

ఎదురు తిరిగిన జనం .......................35

## 3. రైతాంగ పోరాటం

ఐలమ్మ కుటుంబంపై కేసు ................. 39

గుతుపల సంఘం ఏర్పాటు ................ 42

విసునూరు గడీల దొరల సమావేశం ....... 46

ఐలమ్మ పొలంపైకి విసునూరు గూండాలు ...49

పాలకుర్తి కేసు విచారణ ...................52

ఐలమ్మ ఇంటి మీద రజాకార్ల దాడులు ......56

## 4. ఫలితం

పోరాట స్ఫూర్తి ఐలమ్మ .......................59

ఐలమ్మను పట్టించుకోని పార్టీలు ..............61

ఐలమ్మ చివరి రోజులు .......................64

## 5. చరిత్రల ఐలమ్మ

వీరనారి ఐలమ్మ- భీమిరెడ్డి .................. 66

ఐలమ్మ పోరాట పాట ...................... 69

## 6. అనుబంధం

ముఖ్య తారీకులు .............................70

ఆధార గ్రంథాలు .............................71

# నిజాం రాజ్యం

భారతదేశంల బ్రిటీష్ వలస పాలన సాగింది. అయితే వాళ్లు మొత్తం దేశాన్ని ప్రత్యక్షంగ పాలించలేదు. మూడింట్ల రెండు భాగాలను మాత్రమే ప్రత్యక్షంగ పాలించిండ్రు. ఇట్ల బ్రిటీషోళ్లు పాలించిన ప్రాంతాన్ని బ్రిటీష్ ఇండియా అన్నరు. మిగిలిన మూడో భాగాన్ని బ్రిటీషోళ్లు వొదిలి పెట్టిండ్రు. ఈ ప్రాంతాలల్ల స్వదేశీ సంస్థానాలు ఏర్పడ్డయ్. ఈ సంస్థానాల పాలకులు స్థానికులు. మొత్తం దేశంల ఐదొందల దాంక సంస్థానాలు అట్ల ఏర్పడ్డయ్. అట్లాంటి సంస్థానాలల్ల హైదరాబాద్ అతి పెద్దది.

విశిష్టమైన హైదరాబాద్ సంస్థానాన్ని అనేక రాజవంశాలు పాలించినయ్. శాతవాహనులు, ఇక్ష్వాకులు, వాకాటులు, విష్ణు కుండినులు, బాదామి చాళుక్యులు, రాష్ట్ర కూటులు, వేములవాడ చాళుక్యులు, కళ్యాణి చాళుక్యులు, ముదిగొండ చాళుక్యులు, వెన్గొండ వంశీయులు, కందూరు చోడులు, కాకతీయులు, ముసునూరి వంశీయులు, రేచర్ల పద్మనాయకులు, బహమనీ సుల్తానులు, కుతుబ్ షాహీలు, మొగలు వంశీయులు, అసఫ్‌జాహీ వంశీయులు... వరుసగా పాలించిండ్రు. ఈ వరుసల పాలించిన చివరి రాజవంశం అసఫ్‌జాహీ వంశం. వీళ్లు నిజాం బిరుదుతో పాలించిండ్రు. ఈ నిజాం వంశంల చివరి రాజు మీర్ ఉస్మాన్ అలీఖాన్.

హైదరాబాద్ కొద్ది గొప్ప తక్కువ సొతంత్ర రాజ్యం. అసఫ్‌జాహీల పాలనల కూడా హైదరాబాద్ సొతంత్ర రాజ్యంగనే ఉన్నది. ఈ సంస్థాన పాలకులకు బ్రిటీష్ పాలకులతోటి మంచి దోస్తానా ఉంది. అయితే బ్రిటీష్ పాలకులకు, నిజాంలకు నడుమ సైనిక ఒప్పందం వంటి అవగాహన ఉంది. ఇది తప్పితే నిజాం రాజులు పూర్తి సొతంత్రంగ పాలించిండ్రు.

హైదరాబాద్ రాజ్యంల ప్రత్యేక చట్టాలు ఉన్నయ్. బ్రిటీష్ ఇండియాల ఉన్న చట్టాలు హైదరాబాద్ రాజ్యంల చలామణి అయ్యేవి కావు. బ్రిటీష్ ఇండియాల చెలామణిల ఉన్న కల్దారుసిక్కాతోటి సంబంధం లేకుంట నిజాంల కాలంల సొంత నాణేలు కూడా వేసిండ్రు. అవి హాలీసిక్కా పేరుతోటి చెలామణి అయినయ్. నిజాం సంస్థానంల

ప్రత్యేక విమానయాన సంస్థ ఉండేది. సొంత రోడ్డు రవాణా సంస్థ ఉండేది. రైల్వే సంస్థ ఉండేది. ప్రత్యేక తపాల బిల్లలు, పోస్టు కార్డులు కూడా ఉండేవి.

బయటి ప్రాంతం నుంచి ఒక మనిషి హైదరాబాద్ రాజ్యంల కాలుపెట్టాలంటే ముందు నిజాం సర్కారు అనుమతి తీసుకోవాలె. ఒక్క బ్రిటీష్ ఇండియా ప్రాంతం నుంచే కాదు, మరే ఇతర దేశం నుంచి మనిషి వచ్చినా ఇదే పద్ధతి. ఇది చట్టం. కారణం హైదరాబాద్ ఒక రాజ్యం. ఈ రాజ్యానికి ఒక సొతంత్రత.

హైదరాబాద్ రాజ్యంల ప్రజలు ఎక్కువ మంది హిందువులు. రాజు ముస్లిం. అయినా రాజు మత సామరస్యం పాటించిండు. ప్రజలు కలిసిమెలిసి బతికిండ్రు. మతం పేరుతో ఏనాడూ గొడవలు కాలేదు.

నిజాం రాజ్యంల ప్రధానంగా మూడు భాషా ప్రాంతాలు ఉండేవి. తెలంగాణ ప్రాంతం, మరత్వాడా ప్రాంతం, కన్నడ ప్రాంతం. తెలంగాణ ప్రాంతంల ఎనిమిది జిల్లాలు ఉండేవి. నల్లగొండ, వరంగల్, కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మహబూబ్‌నగర్, మెదక్, అత్రాఫ్‌బల్దా. అత్రాఫ్ ప్రాంతమే తర్వాత హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలుగా ఏర్పాటయింది. అప్పటికి ఖమ్మం జిల్లా కూడా లేదు. ఆ ప్రాంతం వరంగల్ జిల్లాల భాగంగా ఉంది.

మరత్వాడా ప్రాంతంల ఐదు జిల్లాలు ఉండేవి. ఔరంగాబాద్, బీడ్, పర్భనీ, నాందేడ్, ఉస్మానాబాద్. ఇక మూడవది కన్నడ ప్రాంతం. ఈ ప్రాంతంల మూడు జిల్లాలు ఉండేవి. గుల్బర్గా, రాయచూర్, బీదర్. మూడు భాషా ప్రాంతాలల్ల కలిపి మొత్తం పదహారు జిల్లాలు. ఈ జిల్లాలు అన్నీ కలిసి హైదరాబాద్ సంస్థానం. ఈ మూడు ప్రాంతాలల్ల ప్రజల భాష తెలుగు, మరాఠీ, కన్నడం. అధికార భాష మాత్రం ఉర్దూ. అచ్చమైన రాచరిక పాలన సాగింది.

పరిపాలన సౌకర్యం కోసం సంస్థానంల ఉన్న పదహారు జిల్లాలను కలిపి నాలుగు సుభాలుగా ఏర్పాటు చేసిండ్రు. మొత్తం నాలుగింట్లె తెలంగాణల రొండు సుభాలు- మెదక్, వరంగల్లు ఉండేవి. వరంగల్లు సుభాకు వరంగల్లు ముఖ్య స్థానం. మెదక్ సుభాకు మాత్రం హైదరాబాద్ ముఖ్యస్థానం.

మెదక్ సుభాల ఐదు జిల్లాలు- మెదక్, అత్రాఫ్‌బల్దా అంటే హైదరాబాద్, నిజామాబాద్, మహబూబ్‌నగర్, నల్లగొండ జిల్లాలు ఉండేవి. ఆనాడు నల్లగొండ జిల్లాల నల్లగొండ, మిర్యాలగూడ, సూర్యాపేట, రామన్నపేట, దేవరకొండ, భువనగిరి, హుజూర్‌నగర్, జనగాం తాలూకాలు ఉండేవి. జనగాం తాలూకా ఆ తర్వాత వరంగల్లు జిల్లాల చేరింది.

వరంగల్ సుభాల మూడు జిల్లాలు–వరంగల్, కరీంనగర్, ఆదిలాబాద్ ఉండేవి. మరత్వాట ప్రాంతం ఔరంగాబాద్ సుభాగా ఉండేది. ఈ సుభాల ఐదు జిల్లాలు– ఔరంగాబాద్, బీఢ్, నాందేడ్, పర్భని, ఉస్మానాబాద్ ఉండేవి. కన్నడ ప్రాంతం గుల్బర్గా సుభాగా ఉండేది. ఈ సుభాల మూడు జిల్లాలు–గుల్బర్గా, బీదర్, రాయచూర్ ఉండేవి.

ఈ సుభాలకు అధిపతులు సుబేదార్లు. వీళ్లకు రెవెన్యూ అధికారాలు ఉండేవి. జిల్లా అధికారులుగా తాలూక్దార్లు–కలెక్టర్లు ఉండెటోళ్లు. బ్రిటీష్ ఇండియాల సివిల్ సర్వీస్ అధికారులు ఉన్నట్లుగానే హైదరాబాద్ రాజ్యంల సివిల్ సర్వీసెస్ (హెచ్‌సిఎస్) అనే శిక్షణ పొందిన అధికారులు ఉండెటోళ్లు. నిజాం నవాబుకు సొంత అధికార వర్గం ఉండేది. సొంత సైన్యం ఉండేది.

సంస్థానంల నిజాం, ఆయన సామంతుల ప్రత్యక్ష పాలనల మూడో వంతు భూభాగం ఉండేది. స్వయంగా నిజాం పెద్ద జాగీర్దారు. నిజాం జాగీరు ప్రాంతాన్ని 'సర్ఫేఖాస్' అనెటోళ్లు. హైదరాబాద్ జిల్లాల ఉన్న భూములల్ల ఎక్కువ భాగం నిజాం సొంతం. తెలంగాణల మొత్తం 646 సర్ఫేఖాస్ గ్రామాలు ఉండేవి. ఒక్క హైదరాబాద్ జిల్లాలనే 573 సర్ఫేఖాస్ గ్రామాలు ఉండేవి.

నిజాం నవాబు దగ్గరి బంధువుల ఆధీనంల కూడా పెద్ద ఎత్తున భూములు ఉండేవి. వీటిని 'పాయెగా' అనెటోళ్లు. సంస్థానమంతట జాగీరు ప్రాంతాలు ఉండేవి. వీటిల్ల అతి పెద్ద జాగీరు ప్రాంతాలకు కొన్నింటికి రెవెన్యూ, పోలీసు, న్యాయాధికారాలు ఉండేవి. ఈ అధికారులల్ల కూడా తాలూకా జిల్లా స్థాయి అధికారులు ఉండెటోళ్లు. జాగీరుదారులల్ల ముస్లింలు, హిందువులు కూడా ఉండెటోల్లు.

తెలంగాణల సుమారు పది వేల గ్రామాలల్ల 2600 వరకు జాగీరు గ్రామాలు ఉండేవి. అట్లనే మఖ్తాలనే ప్రాంతాలు కూడా ఉండేవి. ఈ ప్రాంతాల అధిపతులు మఖ్తాదారులు. వీరు నిజాం నవాబుకు ఏడాది కింత చొప్పున సొమ్ము చెల్లించెటోళ్లు.

ఇది కాకుండా నేరుగా ప్రభుత్వం కింద కూడా కొంత భూమి ఉండేది. ఈ భూమిని ఖల్సా ప్రాంతం అనెటోళ్లు. ఈ ప్రాంతంల భూమి, భూస్వాముల ఆస్తి. అయితే వీళ్లు సొంతంగా వ్యవసాయం చేసెటోళ్లు కాదు. కొంత భూమిని కౌలుకు ఇచ్చెటోళ్లు. మరికొంత భూమిని జీతగాండ్లు, కూలీల సాయంతోటి సేద్యం చేసెటోళ్లు.

పాయెగాలు, జాగీర్దారులు, మఖ్తాదారులు కాకుంట రైతుల యాజమాన్యంల కూడా భూములు ఉండేవి. ఈ భూములల్ల రైతులు సొంతంగా కష్టపడి పని చేసెటోళ్లు. ఇంకా భూమి లేని పేదలు కూడా ఊర్లల్ల ఉండెటోళ్లు. వీళ్లు వ్యవసాయ కూలీలుగా పనిచేసెటోళ్లు.

నిజాం రాజ్యంల భూములు కొంత మంది చేతుల్లనే ఉండేవి. వీళ్ల చేతుల్లనే పోలీసు పటేల్, మాలిపటేల్, పట్వారీ వంటి వతన్లు ఉండేవి. వీళ్లే అధికారం చెలాయించెటోళ్లు. మరో వైపు ఊర్లల్ల అత్యధిక కుటుంబాలకు గుంట భూమి కూడా ఉండేది కాదు. ఆ కుటుంబాలు కాయకష్టం మీదనే బతికేయి. అయితే వారి రెక్కల కష్టాన్ని కూడా ఈ భూస్వాములు దోచుకునెటోళ్లు. వతందార్ల ఆగడాలకు సామాన్య జనం బలయ్యేటోళ్లు.



హైదరాబాద్ సంస్థానం

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Chakali+Ilamma**

* * *